# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

సోమవారం ఫిబ్రవరి 5 2024 పేజీలు : 8






## పాశం సతీమణికి నోబెల్ అవార్డు



నోబెల్ అవార్డు అందుకున్న పాశం సంధ్యారాణి

- అభినందనలు తెలియజేసిన తెదేపా నాయకులు కార్యకర్తలు ప్రముఖులు

రాము -గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) : గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సతీమణి పాశం సంధ్యారానికి నోబుల్ అవార్డు లభించింది. గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ సతీమణి సంధ్యారాణి యోగ విభాగంలో నోబెల్ వరల్డ్ రికార్డ్ సృష్టించినట్లు వసంత యోగ అకాడమీ నిర్వాహకురాలు వసంతలక్ష్మి

వివరాలు 8 లో

## మేనకూరు అభివృద్ధే లక్ష్యం

- వైసీపీ విజయం కోసం నిబద్ధతతో పని చేస్తా
- సొంత పార్టీ నాయకులను కించపరిస్తే నాలుక కోస్తా
- తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదు
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాది
- ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన వారే నాయకులు
- వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి

నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)

తన స్వంత గ్రామం మేనకూరు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్ట సుధాకర్ రెడ్డి తెలియజేశారు. తన సొంత నిధులు కోటి యాభై లక్షల రూపాయల వ్యయంతో మేనకూరులో నిర్మించిన వైయస్సార్ స్మృతి వనం ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన

వివరాలు 12 లో







నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న విలేకరులు

12

### జర్నలిస్టులపై దాడి చేసిన వారిని శిక్షించాల్సిందే!

- జర్నలిస్టులపై దాడి హేయం
- దాడికి పాల్పడిన అల్లరిమూకలను అరెస్టు చేయాలి
- జేపీఎండబ్ల్యూపి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన

## ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవలోనే ఉంటా!




ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవలోనే ఉంటానని గూడూరు నియోజకవర్గం ఎంత అభివృద్ధి చేశానని ప్రత్యేక హెూదా కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి రాజీనామా చేయమంటే వెంటనే చేసి వైసిపి పార్టీలో చేరి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రజాసేవకే నా జీవితాన్ని అంకితం చేశానని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు.

రాము- గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )

- గూడూరు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశా
- పార్టీ నాకు ద్రోహం చేసింది ...నేను కాదు....!
- పార్టీ కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్నా
- తిరుపతి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా
- ప్రత్యేక హెూదా కోసం సీఎం రాజీనామా చేయమంటే వెంటనే చేశా.
- పవన్ ఆహ్వానం మేరకే మంగళగిరి కి వెళ్లి కలిశా
- తదుపరి కార్యచరణ త్వరలో మీడియా ముందు ప్రకటిస్తా
- నా ఎజెండా సామాజిక న్యాయం, సమానత్వం
- 75 ఏళ్లలో లేని అభివృద్ధి ఐదేళ్లలో చేశాను..!
- ప్రజలకోసం కుటుంబానికి దూరమయ్యాను
- ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు సంచలన వ్యాఖ్యలు

7

ప్రజాప్రశ్న
సోమవారం 5 ఫిబ్రవరి 2024

## అద్వానికి భారతరత్న పురస్కారంపై హర్షం



**వాకాడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రామ జన్మభూమి పోరాటయోధుడు రథయాత్ర నాయకుడు లాల్ కృష్ణ అద్వానీకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించిన సందర్భంగా గూడూరు బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి వర్షం వ్యక్తం చేసి సంబరాలు నాయకులతో కార్యకర్తలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ఎల్ కె అద్వానీ 15 ఏళ్ల వయసులోనే అర్ ఎస్ ఎస్ లో చేరి, భారతీయ జన్ సంఘ్ లో చురుగ్గా పనిచేశారాన్నరు. భారతదేశ 7వ ఉప ప్రధానిగా, మూడుసార్లు పార్టీ అధ్యక్షుడిగా, రాజ్యసభ సభ్యులుగా, కేంద్ర మంత్రిగా పనిచేశారన్నారు. అద్వానీ గొప్పతనానికి కేంద్రం భారతరత్న ప్రకటించడం భారతదేశానికే కాకుండా ప్రపంచానికే గర్వకారణం అన్నారు.

## సాగునీటి కోసం తెలుగుగంగా నీళ్ళు ఇప్పించాలంటూ ఎమ్మెల్యేకు వినతి



**రాము – ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండలంలోని పలు గ్రామాలలోని రైతులు నీటి కొరతతో భయాందోళన చెందుతున్నారు అని తెలుగు నీళ్ళు ఇప్పించి అండగా నిలవాలని ఓజిలి మండల నాయకులు ఎమ్మెల్యేను కోరారు.దీనికి స్పందించిన ఎమ్మెల్యే కీలివేటీ సంజీవయ్య గారు తెలుగు గంగా ఉన్నతధికరులతో ఫోన్లో మాట్లాడి సోమవారం నుంచి నీరు విడుదల చేసేల చర్యలు చేపట్టారు . అందుకు ఎమ్మెల్యే కిలివేటికి దన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్యే కిలివెటి సంజీవయ్య గారిని కలిసిన వారిలో వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి , కనుమూరు గోపాల్ రెడ్డి , దేశిరెడ్డి మధుసూధన్ రెడ్డి , జేసిఎస్ మండల కన్వీనర్ ఖాదర్ బాషా , కొండవల్లిపాడు, కర్రబల్లవోలు సర్పంచులు కొండూరు ప్రభాకర్ రాజు , యల్లా సురేష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## టీడీపీతోనే బీసీల అభివృద్ధి సాధ్యం

▸▸ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం



**దొరవారి సత్రం ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీతోనే బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు.దొరవారి సత్రంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జయహెూ బీసీ కార్యక్రమం మండల బీసీ సెల్ అధ్యక్షులు ముమ్మడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బీసీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే జరిగిందని, తెలుగుదేశం పార్టీకి బీసీలు బ్యాక్ బోన్ గా మొదటి నుంచి ఉన్నారని తెలియజేశారు.చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీసీలకు ఆదరణ పథకం ద్వారా 90 శాతం రాయితీతో కులవృత్తుల వారికి పనిముట్లు అందజేసి వారి జీవితాలలో వెలుగులు నింపిన ఘనత నారా చంద్రబాబునాయుడు కే దక్కుతుందన్నారు.బీసీ కార్పొరేషన్ ద్వారా 50శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేసి బీసీలను ఆర్థికంగా సామాజికంగా ఆదుకున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని తెలిపారు. ఎస్సీ ఎస్టీలకు వర్తిస్తున్న అట్రాసిటీ చట్టం లా బీసీలకు రక్షణ చట్టం తీసుకునేటువంటి ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. బీసీలకు రాజకీయాలలో అధిక ప్రాధాన్యత ఇచ్చి రాజకీయాలలో రిజర్వేషన్లు కల్పించే బీసీలకు ఆ రాజకీయ వేదికనందించి,అనేక మంది బీసీలను ప్రజాప్రతినిధులు చేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీదే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వస్తే తిరుపతిని రాజధానిగా చేస్తాం

▸▸ మాజీ ఎంపీ చింతామోహన్




**రాము –గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తిరుపతిని రాజధానిగా చేస్తామని తిరుపతి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ చింతామోహన్ స్పష్టం చేశారు. గూడూరులో శనివారం చింతా మోహన్ ఆధ్వర్యంలో మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను పంచి పెడుతూ ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం టవర్ క్లాక్ సెంటర్లో మీడియాతో ఆయన మాట్లాడారు. 300 ఏళ్ల క్రితం వీరబ్రహ్మేంద్రస్వామి రాసిన కాలజ్ఞానంలో కూడా తిరుపతి రాజధాని అవుతుందని చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే తిరుపతి రాజధాని అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలతో పదేళ్లుగా అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు లక్షలాది మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్రానికి దుగరాజపట్నం, మన్నవరం బెల్ ప్రాజెక్టులను తీసుకొస్తే దానిని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేశాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో దళితుల పట్ల అంటరానితనం రాజ్యమేలుతోందని విమర్శించారు. ఎలాంటి నేరం చేయని దళితుడు, అమాయకుడైన కోడి కత్తి శీనును జగన్ ప్రభుత్వం ఐదేళ్లుగా జైల్లోనే ఉంచి అతని కుటుంబానికి మానసిక క్షోభకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు. అసలు కోడి కత్తి సీనులో శీను ఉన్నాడు గానీ కోడి కత్తి లేదన్నారు. ప్రస్తుతం మంత్రిగా ఉన్న అప్పటి ఓ ఎమ్మెల్యే ఎయిర్ పోర్టులోకి బాటిల్లో రక్తాన్ని తీసుకొచ్చి జగన్మోహన్ రెడ్డి చొక్కాకు పూసి కోడి కత్తి డ్రామాలాడారని ఆరోపించారు. చంద్రబాబు పేదల ద్రోహి అని విమర్శించారు. బాబు పాలనలో పేదలు దగాపడ్డారని ఆరోపించారు. చంద్రబాబు ఇళ్లు కట్టుకోమని పేదలకు చెప్పి, ఇల్లు కట్టుకున్న పేదలకు ఒక పైసా కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తిరుపతిని రాష్ట్ర రాజధానిగా చేస్తామన్నారు. తిరుపతి రాజధాని వద్దనే దమ్ము దైర్యం జగన్, చంద్రబాబులకు ఉందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పంటా శ్రీనివాసులురెడ్డి, పట్టణ, మండలాధ్యక్షులు బాస్కర్ రావు, దర్శి నాగభూషణం, తిరుపతి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మెదూరు శ్రీనివాసాచారి, ఐఎన్సీ ఓబీసీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ రావూరు బ్రహ్మయ్య, నియోజకవర్గ ఛైర్మన్ గుంటమడుగు సుబ్బరామరాజు, పర్వతాల శీను, అనిల్ కుమార్, సయ్యద్ తాజుద్దీన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్యమతస్థులకు శ్రీవారి సేవకు అనుమతి పరిశీలన

▸▸ టీటీడీ ఈవో అయితే ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకుంటారా?

▸▸ టిటిడి ఈవో ప్రకటనపై గాలి భానుప్రకాష్ రెడ్డి ఫైర్

**▸▸ అన్యమతస్థులను శ్రీవారి సేవకు అనుమతించే అంశాన్ని పరిలిస్తామంటూ టీటీడీ ఈవో ధర్మారెడ్డి చేసిన ప్రకటనపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.**



**తిరుమల ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** అన్యమతస్థులను శ్రీవారి సేవకు అనుమతించే అంశాన్ని పరిలిస్తామంటూ టీటీడీ ఈవో ధర్మారెడ్డి చేసిన ప్రకటనపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీ ఈవోపై ఫైర్ అయ్యారు. అన్యమతస్థులను శ్రీవారి సేవకు అనుమతించే అంశాన్ని పరిలిస్తామని ఈవో ధర్మారెడ్డి ప్రకటించడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అన్యమతస్థుల సేవలను వినియోగించుకుంటామని ధర్మారెడ్డి ఏ హెూదాలో ప్రకటిస్తారని ప్రశ్నించారు. టీటీడీ ఈవో అయితే ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకుంటారా అని నిలదీశారు. అన్యమతస్థుల సేవలు టీటీడీకి అవసరం లేదన్నారు. ధర్మారెడ్డి తన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే టీటీడీలో అనేక మంది అన్యమతస్థులు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. స్వామి వారికి మొక్కని వారు టీటీడీలో విధులు నిర్వర్తిస్తూ జీతాలు తీసుకుంటున్నారన్నారు. టీటీడీలో పని చేస్తున్న అన్యమతస్థ ఉద్యోగులను వెంటనే ప్రభుత్వానికి సరెండర్ చేయాలని భానుప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు.

# మహిళలకు వరం వైఎస్ఆర్ ఆసరా : ఎమ్మెల్యే కిలివేటి



**రాము ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, వైఎస్ఆర్ ఆసరా వారికి వరంగా మారిందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. ఏపిఎం నిర్మల ఆధ్వర్యంలో శనివారం ఓజిలి మండల కేంద్రంలోనీ మైదానంలో సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఆనంతరం ఆసరా నిధులకు సంబందించిన చెక్కులను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో పేదరికం తగ్గిందన్నారు. డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. చంద్రబాబు హయాంలో డ్వాక్రా సంఘాలు ఎ, బి గ్రేడులు 19 శాతం మాత్రమే ఉన్నాయని, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలవల్ల డ్వాక్రా సంఘాల ఎ, బి గ్రేడులు 90 శాతానికి పైగా చేరాయన్నారు. రూ.5 లక్షల ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచడం ఒక రికార్డన్నారు. వైఎస్ఆర్ నాల్గవ విడత కింద 623సంఘాలకు రూ.4కోట్లు, 80 లక్షల 93,970 రూపాయలు నగదు 5896 మంది సభ్యులకు లబ్ధి చేకూరిందన్నారు. ఎవ్వరి ప్రమేయం లేకుండా అర్హుల ఖాతాలలో డబ్బులు పడటం, సంక్షేమ పథకాల కోసం ఎవ్వరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చేశారన్నారు. ప్రతి ఇంటికి మూడు, నాలుగు పథకాల లబ్ది చేకూరడం వైసిపి పాలనలో జనం మెచ్చిన మార్పులని తెలిపారు. మళ్లీ రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డిని గెలిపించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ శివరాం సుబ్బయ్య,మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు గుంట మడుగు రవీంద్ర రాజు, ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, ఎంపీటీసీలు రఘురాం రాజు, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, సొసైటీ అధ్యక్షులు రాజారాం రెడ్డి, ఉచ్చూరు శోభారాణి, వైస్ ఎంపీపీ ప్రసాద్ రాయన్న నాయుడు, మహిళా అధ్యక్షురాలు ఉచ్చూరు హరినాథ్ రెడ్డి,ముమ్మడి సుబ్బారావు యాదవ్, దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్ రాజు, దామోదర్ రాజు, జరుగుమల్లి బాబిరెడ్డి, ఈశ్వర్ రాజు రామ చంద్ర రాజు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు ,పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
సోమవారం 5 ఫిబ్రవరి 2024

# గ్రామీణ క్రీడాకారుల్లోని నైపుణ్యం వెలికి తీయడమే సీఎం ఉద్దేశం



- రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి
- మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి
- జిల్లాలో అట్టహాసంగా ముగిసిన "ఆడుదాం ఆంధ్ర" పోటీలు
- క్రీడాకారులకు బహుమతి ప్రదానోత్సవం

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. సచివాలయ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు క్రీడలను విజయవంతంగా నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ వికాస్, క్రీడాప్రాధికార సంస్థ అధికారులు, జిల్లా యంత్రాంగం, క్రీడాకారులు, కోచ్ లు, సచివాలయ సిబ్బంది అందరిని ప్రత్యేకంగా మంత్రి అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ముగింపు సందర్భంగా నెల్లూరు నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శనివారం సాయంత్రం సుబ్బారెడ్డి క్రీడామైదానంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో విజేతలైన క్రీడాకారులకు రాష్ట్ర మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హరినారాయణ్, జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, నగర కమిషనర్ వికాస్ మర్మత్, నెల్లూరు ఆర్డీవో మలోల, జిల్లా క్రీడా శాఖ అధికారి యతిరాజు తదితరులతో కలిసి నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి క్రీడాకారులకు బహుమతులను అందించారు. అంతకుముందు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రదేశాత్మంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని వారి వారి ప్రతిభను చాటుకున్న క్రీడాకారులను మనస్ఫూర్తిగా అభినందిస్తానని చెప్పారు. సచివాలయం, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో విజేతలైన క్రీడాకారులు ఇదే క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ రాష్ట్రాలలో కూడా నెల్లూరు ప్రతిభను చాటాలని విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆకాంక్షించారు. క్రీడల్లో పాల్గొని గెలుపొందిన నెల్లూరు రూరల్ క్రీడాకారులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర వైసీపీ అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచల్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు ఉడత మురళీ యాదవ్, సిహెచ్ సూరిబాబు వై శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రోజన్ వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం

**రాము -ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండల పరిధిలోని ఆర్మేనిపాడు గ్రామంలో శనివారం రైతు భరోసా కేంద్రం పరిధిలోని రైతులకు వ్యవసాయ సాంకేతికయాజమాన్యసంస్థ నెల్లూరు వారి సౌజన్యంతో ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో హైడ్రోజెల్ వినియోగంపై అవగాహన సదస్సును నిర్వహించారు. రైతులకు వర్మీకంపోస్ట్, ట్రైకోడె ర్మా, హైడ్రోజలు ఉచితంగా సరఫరా చేసి ఎంత మోతాదులో వినియోగించా లో తెలియజేశారు. హైడ్రోజెల్ వాడకం వల్ల మొక్కలు



తక్కువ నీటిని తీసుకుం టాయని కరువు పరిస్థితిలో నీటి ఎద్దడిని తట్టుకుంటాయని తెలియజేశారు. అలాగే నిమ్మ, మిరపసాగులో చీడపురులు నివారణకు వాడాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ పీడీ సత్యవాణి, ఆత్మ డీపీడీ శివనారాయణ, ఉద్యాన అధికారి శారద, వీహెచ్ఎ వంశీ, రైతులు పాల్గొన్నారు.

# కన్న తల్లిదండ్రులే సూత్రధారులు!

- డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి వెల్లడి
- మతిస్థిమితం లేని కూతురిని అడ్డు తొలగించుకున్నారు
- మిస్టరీ కేసును ఛేదించిన చిట్టమూరు పోలీసులు
- చిట్టమూరు చెరువులో అనుమానాస్పదంగా బాలికమృతి
- స్థానికులు హర్షం..సిబ్బందికి అభినందనలు

**చిట్టమూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గత నెల 24వ తేదీ చిట్టమూరు చెరువులో శవమై తేలిన గుర్తు తెలియని బాలిక కేసు మిస్టరీని చిట్టమూరు పోలీసులు ఛేదించారు. శనివారం గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి చిట్టమూరు పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. కన్న తల్లిదండ్రులే అసలు సూత్రధారులుగా బాలికను హత్య చేసి చెరువులో పడేసినట్లు తెలిపారు. మతిస్థిమితం లేని కూతురుని పోషించలేక గొంతు నులిమి అడ్డు తొలగించుకున్నారని వివరించారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు తిరుపతి జిల్లా ఎస్పీ పి పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి సూచనలతో సీఐ హరికృష్ణ ఆధ్వర్యంలో చిట్టమూరు పోలీస్ సిబ్బంది స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి పలు కోణాల్లో కేసును విచారించి ఛేదించారన్నారు. పెళ్ళకూరు మండలం తాల్వాయిపాడు గ్రామానికి చెందిన సూళ్లూరు గురవయ్య,మమతల ఏకైక కుమార్తె సూళ్లూరు గురు శిల్ప పుట్టుకతో అంగవైకల్యంతో బాధపడుతూ నిత్యం ఇబ్బందులు ఎదుర్కొనేవారు. మూడు



సంవత్సరాలుగా బిడ్డ ఆలనా పాలన చూసిన తల్లిదండ్రులు తమ బతుకులే భారంగా మారడంతో బిడ్డను పెంచి పోషించలేమని దిక్కుతోచని స్థితిలో కన్న బిడ్డను చంపుకున్నారన్నారు. గత నెల 20వ తేదీ మధ్యాహ్నం తాల్వాయిపాడు గ్రామంలో తల్లి మమత ఇంటి బయట కాపలా ఉండి,తండ్రి గురవయ్యతో మృతురాలు గురు శిల్పను మంచం మీద పడుకో పెట్టి గుడ్డను ముఖం మీద ఉంచి ఊపిరాడినీయకుండా చంపేసి చిట్టమూరు చెరువులో పడేసినట్లు విచారణలో తేలిందన్నారు.ఆమేరకు భార్య, భర్తలు ఇద్దరిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు.తక్కువ సమయంలో కేసును ఛేదించిన వాకాడు వలయాధికారి హరికృష్ణ, చిట్టమూరు ఎస్సై కామినేని గోపి, పోలీసు సిబ్బందిని డిఎస్పి అభినందించి, రివార్డులకు సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు. తక్కువ సమయంలో చాకచక్యంగా కేసును ఛేదించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేసి పోలీసులను అభినందించారు.



# వైసీపీ నుంచి 100 కుటుంబాల ప్రతినిధులు జనసేనలో చేరికలు

**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి ఇంఛార్జి దేవర మనోహర ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ నాయకత్వం, జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి చంద్రగిరి నియోజకవర్గం, రామచంద్రాపురం మండలం, సి.కే పల్లి పంచాయతీలోని చిట్టత్తురు గ్రామానికి చెందిన పురుషోత్తం నేతృత్వంలో, మండల అధ్యక్షులు సంజీవి హరి అధ్యక్షతన దాదాపు 100 కి పైగా కుటుంబాల ప్రతినిధులు, అధికార వైసిపి పార్టీ నుండి జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. దేవర మనోహర మాట్లాడుతూ పల్లెట్టూర్లు, పట్టుగూడ్లని అలాంటి పల్లెటూరులో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని ఎమ్మెల్యే చెవిరెడ్డి ఎమ్మెల్యే గా కొనసాగే అర్హతే లేదు, పబ్లిసిటీ మీద పెట్టే శ్రద్ధ ప్రజల కష్టాలపై పెడితే వారి జీవితాలు బాగుపడతాయని పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో ఇప్పటికే చాలామంది జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి ప్రతి నిత్యం ఎక్కడో ఒక చోట వందలకొద్దీ పార్టీలో చేరడం శుభపరిణామం అని, అలాంటిది చంద్రగిరిలో ఈ చేరికలు చూస్తున్నట్లుంటే నియోజకవర్గంలో అభివృద్ధిపై ఆశలు చిగురింపజేస్తున్నయని రేపు రాబోయే ఎలక్షన్లలో పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వడం కూడా ఖాయమని, ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ముందుకు వచ్చి జనసేనతో ప్రయాణించాలని ఈ రాష్ట్ర దశ దిశా మార్చే నాయకుడి వెంట నడవాలని పిలుపునిచ్చారు. అలాగే రానున్న రోజుల్లో చంద్రగిరి నియోజకవర్గంలో భారీ చేరికలు ఉంటాయని, నియోజకవర్గంలోని ఇతర పార్టీ కీలక నేతలు, ప్రముఖులు చేరుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, యువ నాయకులు పగడాల యువరాజ్ రాయల్, తపసి మురళి రెడ్డి, నూనె దిలీప్, గుర్రప్ప, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# అనిల్ కుమార్ యాదవ్ కృషి ఎంతో ఉంది

- నెల్లూరు సిటీ వైసీపీ అభ్యర్థి ఖలీల్

**నెల్లూరు ప్రతినిధి ప్రజాబంధం న్యూస్ :** అనిల్ కుమార్ యాదవ్ వల్లే తనకు ఎమ్మెల్యే టికెట్ వచ్చిందని నెల్లూరు సిటీ వైసీపీ అభ్యర్థి, డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనను నెల్లూరు సిటీ వైసీపీ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల సంతోషంగా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను కచ్చితంగా భారీ మెజారిటీతో గెలుస్తానని దీమా వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయన్నారు. నాకు ఈ టికెట్ రావడం వెనుక ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ కృషి ఎంతో ఉంది. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో వర్గ విభేదాలు లేవు. వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులమంతా కలిసే ఉన్నాం. మేమంతా కలిసి పని చేస్తాం. జగన్ను మళ్లీ సీఎం చేస్తామ"ని ఎండీ ఖలీల్ అన్నారు. తనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినందుకు సీఎం జగన్కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు సిటీ వైసీపీ అభ్యర్థిగా ఎండీ ఖలీల్ ను ఎంపిక చేయడాన్ని నెల్లూరు రూరల్ వైసీపీ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్ రెడ్డి స్వాగతించారు. కాగా, నెల్లూరు సిటీ అసెంబ్లీ స్థానానికి ప్రస్తుతం అనిల్ కుమార్ యాదవ్ వహిస్తున్నారు. అయితే ఈసారి ఎన్నికల్లో నరసరావుపేట ఎంపీ స్థానం నుంచి పోటీ చేయాలని ఆయనను అధిష్టానం ఆదేశించింది. ఈ నేపథ్యంలో నెల్లూరు సిటీ సీటును ఎండీ ఖలీల్కు కేటాయించారు.



ప్రజాప్రశ్న
సోమవారం 5 ఫిబ్రవరి 2024




## ఆడదాం ఆంధ్రలో సత్తా చాటుకున్న వి ఎస్ యూ విద్యార్థులు...

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** కాకుటూరు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం తరపున ఆడదాం ఆంధ్రాలో గెలుపొందిన విద్యార్థులను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జిఎం సుందరవల్లి అభినందించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలోని మెరైన్ బయాలజీ విభాగానికి చెందిన విద్యార్థులు జి.నరసింహ, పి. సుబ్రహ్మణ్యం ఆడుదాం ఆంధ్ర లో మండల, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో కోకోలో మొదటి బహుమతి మరియు నగదు బహుమతి 60 వేల రూపాయలను గెలుచుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా విశాఖపట్నంలో ఈ నెల ఏడవ తేదీన జరిగే రాష్ట్రస్థాయి కోకో పోటీలకు కూడా ఎంపిక కావడం ఆనందదాయకమన్నారు. విద్యార్థులు చదువుల్లోనే కాక వివిధ రంగాల్లో చురుగ్గా పాల్గొనడం, జాతీయ అంతర్జాతీయ స్థాయికి విశ్వవిద్యాలయం కీర్తి ప్రతిష్టలను తీసుకెళ్లే విధంగా కృషి చేయడం అభినందించదగ్గ విషయం అని పేర్కొన్నారు. విద్యార్థులకు విశ్వవిద్యాలయం నుండి ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.రామచంద్రారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి విజయ నంద్ కుమార్ బాబు, విభాగ అధిపతి డాక్టర్ సిహెచ్.వెంకట్రాయలు, ఆచార్య సిహెచ్.విజేత, డాక్టర్ ఎం.హనుమారెడ్డి, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ కే.సునీత, రవీంద్రమ్మ , ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ రాజధానిగా తిరుపతి చేయాలి..!

- మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ డిమాండ్
- తిరుపతిని రాజధానిగా ప్రకటించే దమ్ము టీడీపీ, వైసీపీకి ఉందా..?

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఏపీ లో త్వరలో ఎన్నికల ప్రక్రియ మొదలు కానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ కొత్త వివాదం తెరపైకి తెచ్చారు. ఇప్పటికే అమరావతి రాజధాని అని టీడీపి అంటే వైసిపి మూడు రాజధానులు పేరుతో నాలుగు సంవత్సరాలు కాలయాపన చేయడం జరిగింది. ఇపుడు చింతా మేహన్ కొత్తగా తిరుపతిని రాజధానిగా చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం నాడు నాయుడుపేట పట్టణం లో పాత బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు తిరుపతి రాజధానిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడంతూ టీడీపి అధినేత చంద్రబాబు నాయుడుకు గానీ, సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి గానీ దమ్ముంటే తిరుపతి ను రాజధానిగా చేయాలని, రాష్ట్ర లో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తిరుపతిని రాజధాని చేస్తామని, టీడీపి, వైసిపి పార్టీలు దోపిడీ దొంగల ముఠాగా మారిందని ప్రజలలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పిసిసి డెలిగేట్ తీగల భాస్కర్, పంట శ్రీనివాసులు రెడ్డి, వెంకటయ్య తదితర పాల్గొన్నారు.



# పీఠాధిపతులు, మఠాధిపతుల ఆశీస్సులతో మరింత గొప్పగా ధర్మ ప్రచారం

- ధార్మిక సదస్సులో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి



**తిరుమల ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మఠాధిపతులు, పీఠాధిపతుల సలహాలు, సూచనలతో సనాతన హిందూ ధర్మప్రచారాన్ని మరింత గొప్పగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ధార్మిక సదస్సు నిర్వహిస్తున్నట్టు టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. తిరుమల ఆస్థాన మండపంలో శనివారం శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సు వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు. భారతదేశం పవిత్రభూమి అని, ఇక్కడే వేదాలు ఆవిర్భవించాయని, సాక్షాత్తు విష్ణుమూర్తి వారు శ్రీరామ, శ్రీకృష్ణ రూపాల్లో అవతరించారని చెప్పారు. ఈ దేశంలోనే ధర్మాచరణకు దిక్సూచిగా తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామివారు స్వయంభువుగా అవతరించారని అన్నారు. స్వామివారి ఆశీస్సులతో అనేక ధార్మిక, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. హిందూ ధర్మాన్ని మరింత విస్తృతంగా ప్రచారం చేయడంలో భాగంగా పీఠాధిపతులు, స్వామీజీలు, భావసారూప్యం గల ఇతర హిందూ మత సంస్థల నిర్వాహకుల నుండి సముచితమైన సూచనలను, సలహాలను స్వీకరిస్తామన్నారు. తాను తొలిసారి ఛైర్మన్ గా ఉన్న సమయంలో రెండు సార్లు ధార్మిక సదస్సులు నిర్వహించి పీఠాధిపతులు, మఠాధిపతుల సూచనలు, సలహాలను స్వీకరించి దళిత గోవిందం, మత్స్య గోవిందం, గిరిజన గోవిందం లాంటి కార్యక్రమాల ద్వారా భగవంతుడిని భక్తుల చెంతకు తీసుకెళ్లామని చెప్పారు. స్వామివారికి సంకీర్తనల సేవ అందించిన శ్రీ అన్నమాచార్యులు, శ్రీ పురందరదాసు, శ్రీ కనకదాసు, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ పేర్లతో ప్రాజెక్టులు నిర్వహిస్తున్నామని చెప్పారు. స్వామీజీల సూచనలతోనే ఎస్వీబీసీ ఛానల్ ఏర్పాటు చేసి ధర్మ ప్రచారానికి కొత్త అధ్యాయం ప్రారంభించామని గుర్తు చేశారు. వేద పరిరక్షణ కోసం వేద విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశామన్నారు. సనాతన హిందూ ధర్మ ప్రచారాన్ని చిత్త శుద్ధితో ప్రజలకు చేరువ చేస్తున్న టీటీడీపై అవాస్తవ విమర్శల దాడి జరుగుతోందని శ్రీ కరుణాకర రెడ్డి స్వామీజీలకు విన్నవించారు. మీ ఆశీస్సులతో, సలహాలు, సూచనలను శాసనంగా భావించి టీటీడీ ధర్మ ప్రచారానికి పునరంకితం అవుతుందని ఆయన స్వామీజీలకు విన్నవించారు. తమ వైపు నుంచి ఏవైనా పొరబాట్లు జరిగి ఉంటే తగిన సూచనలు, సలహాలు ఇస్తే వాటిని సవరించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సు సోమవారం ముగియనుంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పీఠాధిపతులు, మఠాధిపతులు హాజరయ్యారు.

## భాజపా కార్యాలయంలో సంబరాలు

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** రామ జన్మభూమి పోరాటయోధుడు రథయాత్ర నాయకుడు శ్రీ లాల్ కృష్ణ అద్వానీ కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించిన సందర్భంగా నెల్లూరు బిజెపి కార్యాలయంలో సంబరాలు జరిగాయి జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్కే అద్వాని 15 ఏళ్ల వయసులోనే అర్ ఎస్ ఎస్ లో చేరి, భారతీయ జన్ సంఘ్ లో చురుగ్గా పనిచేశారాన్నరు. భారతదేశ 7వ ఉప ప్రధానిగా , మూడుసార్లు పార్టీ అధ్యక్షుడిగా, రాజ్యసభ సభ్యులుగా, కేంద్ర మంత్రిగా పని



చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఆంజనేయ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్, ఓబీసీ మోర్చా జోనాల్ ఇంఛార్జి ముక్కు రాధాకృష్ణ, నియోజకవర్గపు ఇంచార్జిలు మిడతల రమేష్, ఇండ్ల రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కరణం సుభాషిని, గంట విజయశ్రీ భాస్కర్ గౌడ్ దాసరి రాజేంద్రప్రసాద్ మండల అధ్యక్షులు మరియు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఇసుకాసురులను ఇంటికి పంపండి



- ప్రజానేత చంద్రబాబుకు మద్దతు తెలపండి
- తెదేపా మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు
- వైకాపా పాలనలో అన్యాయాలు, అరాచకాలు అభివృద్ధి శూన్యం.
- చిట్టమూరులో స్పీడందుకున్న సైకిల్ పార్టీ ప్రచారం.
- గుణపాడులో ఇంటింటికీ తేదేపా, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీపై ముమ్మర ప్రచారం

**చిట్టమూరు ప్రతినిధి( ప్రశ్న న్యూస్) :** పేదవాడి సొంత ఇంటి అవసరాల కోసం పక్కనే ఉన్న ఇసుకను తెచ్చుకోలేని సామాన్యుడు, అక్రమార్జనే ధ్యేయంగా ఇసుకను వ్యాపారంగా మార్చి బయట రాష్ట్రాలకు ఎగుమతి చేసి పకృతి సంపదను దోచుకుంటున్న వైకాపా ఇసుకా సురులను ఇంటికి పంపాలని తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు విమర్శించారు. శనివారం చిట్టమూరు మండలం గుణపాడులో ఇంటింటికి తెలుగుదేశంలో జన నీరాజనాలు అందుకోగా, హద్దులు దాటిన ప్రజాభిమానంతో స్పీడ్ అందుకున్న సైకిల్ పార్టీ బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీపై ముమ్మర ప్రచారం నిర్వహించారు. మినీ మేనిఫెస్టో పై ఇంటింట ప్రచారం నిర్వహించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు చంద్రబాబు పాలనలో ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తే,ప్రస్తుతం స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతం ఆనుకుని ఉన్న గుణపాడులో సామాన్యుడు చిన్నపాటి ఇల్లు నిర్మించు కోవాలన్నా రాజకీయ పర్మిషన్లు, వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన దుస్థితి వైకాపా పాలనలో నెలకొందన్నారు. బూటకపు పర్మిషన్లతో పకృతి సంపదను కొల్లగొట్టి, లక్షలాది రూపాయలు దోచుకుని ఈ ప్రాంత రైతాంగం, ప్రజల తాగు, సాగునీటి వనరులకు విఘాతం కలిగించారని ఆరోపించారు. తెదేపా హయాంలో గుణపాడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్న ఆయన వైకాపా పాలనలో అన్యాయాలు, అక్రమాలే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. అందరికీ అండగా, అభివృద్ధే అజెండాగా గూడూరు మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ పనిచేశారని ఇంటింటికి తెలుగుదేశంలో ప్రజా మన్నన లందుకుని, కొనియాడిన స్థానికులు ప్రతిగడపలోనూ వైకాపా దుశ్చర్యలను విమర్శిస్తుండడం 2024లోవైకాపా అడ్రస్సు గల్లంతవ్వడం ఖాయన్నారు అంతకుముందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, దివంగత వేణుగోపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు, జిల్లా రైతు కార్యదర్శి మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి, అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, గుండు బోయిన కస్తూరయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు కాపులూరి చెంచురామాచారి, కె మణి,జి శీనయ్య, అంకబాబు, బందిలి అంకయ్య, సిహెచ్ మురళీధర్, సుబ్రమణ్యం, శ్రావణ్, స్థానిక నాయకులు మోహన్ రెడ్డి, గణపతి, రమేష్, సుధీర్, నాగుర్,ముని సుందరయ్య లతో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
సోమవారం 5 ఫిబ్రవరి 2024

# నెరవేరిన కట్ట దంపతుల కల..!

- నేడు మేనకూరులో వైఎస్సార్ స్మృతి వనం ప్రారంభం...!
- మేనకూరు చరిత్రలో సువర్ణ అధ్యాయంగా వైఎస్సార్ స్మృతివనం
- జన్మభూమి కోసం పరితపించిన పుణ్య దంపతులుగా గుర్తింపు
- మంత్రి పెద్దిరెడ్డిచే స్మృతివనం, పలు కార్యాలయాలు ప్రారంభం
- ప్రముఖుల రాకకోసం ఘనంగా ఏర్పాట్లు



**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా మేనకూరులో సెజ్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి అన్ని హంగులతో భావితరాలకు గుర్తుండే విధంగా నిర్మించిన వైయస్సార్ స్మృతి వనాన్ని ఆదివారం ఉదయం 9:30 గంటలకు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించనున్నారు. వైయస్సార్ స్మృతి వనం ప్రారంభోత్సవ ఏర్పాట్లను కట్టా సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన సోదరులు పూర్తి చేశారు. అంగ రంగ వైభవంగా జరగనున్న వైయస్సార్ స్మృతి వనం ప్రారంభోత్సవం కార్యక్రమంలో తిరుపతి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి,తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి,సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నెల్లూరు జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి, పలువురు వైసీపీ సీనియర్ నాయకులు పాల్గొన నున్నారు. ఈనెల 4వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అధ్యక్షతన జరగనున్న వైయస్సార్ స్మృతి వనం ప్రారంభోత్సవం కార్యక్రమంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. .కన్న వారిని .జన్మస్థలాన్ని మరిచిపోకూడదన్న పెద్దల సూక్తిని నాయుడు పేట మండలం మేనకూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కేఎస్ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత కట్టా సుధాకర్రెడ్డి, నాయుడుపేట జెడ్పీటీసీ సభ్యులు కట్టా జ్యోతిరెడ్డి దంపతులు అక్షరాల నిజం చేసి చూపించారు. మేనకూరు చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలిచిపోయేలా పేదల గుండెచప్పుడుగా పిలవబడే దివంగత ముఖ్యమంత్రి కాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి పేరుతో గ్రామ నడిబొడ్డులో వైఎస్సార్ స్మృతివనం ఏర్పాటు చేశారు. పేరుప్రఖ్యాతల కోసం కాకుండా స్వగ్రామంలోని ప్రజలతో పాటు దేశవిదేశాలకు చెందిన వేలాదిమంది పరిశ్రమల కార్మికులు, ఉద్యోగులకు చక్కటి ఆహ్లాదాన్ని పంచడం కోసం వైఎస్సార్ ప్రస్మృతివనాన్ని తీర్చిదిద్దారు.ఒక కోటి 50 లక్షల రూపాయల సొంత నిధులతో కట్టా సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు నిర్మించిన వైయస్సార్ స్మృతి వనం ప్రాంగణంలో డిజిటల్ లైబ్రరీ, వైయస్సార్ రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, బల్క్ మిల్క్ డ్రగ్ యూనిట్ల తోపాటు నాడు నేడు పథకం ద్వారా నిర్మించిన 8 పాఠశాల అదనపు గదులను రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించనున్నారు.మేనకూరు వైయస్సార్ స్మృతి వనం ప్రాంగణంలో విశాలమైన పార్కు,వాకింగ్ ట్రాక్, డిజిటల్ లైబ్రరీ,జిమ్ లు నేటి నుండి ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి.తిరుపతి జిల్లాలో ఎక్కడ లేని విధంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి నిర్మించిన వైయస్సార్ స్మృతి వనం ఈ ప్రాంత ప్రజలకు గుర్తుండిపోతుంది.ఈ సందర్భంగా కట్టా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మేనకూరులో సుమారు 5600 ఎకరాల్లో సెజ్ ను ఏర్పాటుచేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి భావితరాలకు గుర్తుండిపోయే విధంగా వైయస్సార్ స్మృతి వనాన్ని మేనకూరులో అన్ని హంగులతో నిర్మించాలన్న తన ఆశయం నెరవేరినందుకు సంతోషంగా ఉందన్నారు.స్మృతి వనం ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.వైసిపి నాయకులు కార్యకర్తలు,అభిమానులు ప్రజలు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించనున్న వైయస్సార్ స్మృతి వనం ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.





## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** అనుమానాస్పద స్థితిలో కృపానంద్ (29) మృతి చెందాడు. స్థానిక పురపాలక సంఘం పరిధిలోని చెన్నూరు కొత్తగుంట కాలువలో శనివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని వెలికి తీశారు. ఈ సందర్భంగా ఎస్సై మనోజ్ వివరాలు వెల్లడిస్తూ మృతి చెందిన వ్యక్తి గూడూరు పట్టణానికి అశోక్ నగర్ ప్రాంతానికి చెందిన కృప నంద్ (29) అనే వ్యక్తిగా గుర్తించామని ఇతను కనిపించకుండా పోయినట్లు నాలుగు రోజుల క్రితమే కేసు నమోదు చేయడం కూడా జరిగిందని ఆయన తెలిపారు.మిత్రులతో కలిసి మద్యం సేవించేందుకు చెన్నూరు వెళ్లిన కృప నంద్ ఆ తరువాత కనిపించకుండా పోయాడని తన స్నేహితులు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో శనివారం చెన్నూరు గ్రామంలోని కొత్తగుంటలో మృతదేహం ఉందని తెలియడంతో వచ్చి చూడగా అది కనబడకుండా పోయిన కృప మృతదేహంగా గుర్తించామని అయన తెలిపారు. కానీ మృతదేహంపై ఎటువంటి గాయాలు లేవని పంచనామా నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించామని ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## తహసీల్దార్ల నియామకం



**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** జిల్లా పరిధిలోని పలు మండలాలకు తహసీల్దార్లను నియమిస్తూ శని వారం రాత్రి కలెక్టర్ లక్ష్మి షా, డీఆర్వో కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇతర జిల్లాల నుంచి తిరుపతి జిల్లాకు బదిలీపై వచ్చిన వారికి పోస్టులు కేటాయించారు. విధులు కేటాయించిన తహసీల్దార్లు తక్షణం విధుల్లో చేరాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. నియామకాలిలా..కె.సాంబశి వరావు (వెంకటగిరి), జి. నాంచరయ్య (ఓజిలి), కె.శ్రీనివాసశర్మ (చిట్టమూరు), కె.కల్యాణి (సూళ్లూరుపేట). జి. శ్రీనివాస్ (డక్కిలి), బీవీఆర్సీ హెచ్ ప్రసాద్ (దొరవారిసత్రం), డి. నాగరాజరావు (కోట), జి. కరుణకుమార్ (గూడూరు), కె. పుల్లారావు (బాలాయపల్లి), ఎస్.వెంకటనరసింహారావు (వాకాడు), కేవీఆర్వో ప్రసాదరావు (పెళ్లకూరు), ఎం.బాలకిషన్ (బీఎన్ కండ్రిగ). పి. ఉషారాణి (రామచంద్రాపురం), జి. మారుతి (చంద్రగిరి), బి. వాణిశ్రీ (పాకాల), జి. నాగరాజు (చిన్నగొట్టిగల్లు), కె.నరసింహారావు (కలెక్టరేట్), కె.శ్రీనివాసగౌడ్ (పుత్తూరు), డి. హుస్సేన్ సాహెబ్ (పిచ్చాటూరు), కె. రామాంజనేయులు (సత్యవేడు), పి. శరత్ (శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయ ఏవో), ఎ. నాగేశ్వరరావు (తిరుపతి అర్బన్), వి.రాజసింహనరేంద్ర (వడమాలపేట), డి. ఉదయ్భాస్కర్రాజు (ఏర్పేడు), పి.శంకరరావు (నారాయణవనం), ఎంవీఎస్ నారాయణ రెడ్డి (రేణిగుంట), వై. ఉదయభారతి (వరదయ్యపాళెం), బి. శ్రీధర్రావు (దేవదాయ శాఖలో స్పెషల్ తహసీల్దార్), ఎం. శ్రీరాము లునాయక్ (కేవీబీపురం), సి. నరసింహులు (నాగలాపురం), ఎస్. మహబూబ్చంద్ (తిరుపతి గ్రామీణ), కె. జనార్దన్ రాజు (శ్రీకాళహస్తి), ఎస్. ద్వారకనాథరెడ్డి (తిరుపతి ఆర్జేసీ కార్యాలయంలో ప్రత్యేక తహసీల్దార్ తాసిల్దార్లుగా కలెక్టర్ లక్ష్మి షా ఉత్తర్వులు జారీ చేశారు.

## తనపై ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా..!

- రాజకీయంగా ఎదుర్కొనలేక బురద చల్లుతున్నారు
- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** ఆరోపణలు చేయడం సబబు కాదని, తనపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సవాల్ విసిరారు. శనివారం నెల్లూరు లోని వైఎస్సార్సీపీ పార్టీ జిల్లా పార్టీ కార్యాలయం లో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపికి చెడ్డ పేరు తెచ్చేందుకు తనను రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగతంగా నాతో పాటూ నా కుటుంబ సభ్యులపై కొన్ని పత్రికలను అడ్డుపెట్టుకుని బురద చల్లుతున్నారని బోగోలు మండలంలో భూములు అక్రమించానని ఆరోపిస్తున్నారని, ఒక బహుళ జాతి కంపెనీ నుంచి ఆ భూములు కొనుగోలు చేశామని ఈ భూమికి సంబందించిన అన్ని పత్రాలు తమవద్ద ఉన్నాయని, వాస్తవాలు తెలుసుకోకుండా కొన్ని పత్రికలు నాపై ఆరోపణలు చేయడం సరికాదు అని మా భూముల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయని నిరూపిస్తే ఆ భూమిని మొత్తం అనాథ ఆశ్రమానికి రాసిచ్చి తాను రాజకీయాల నుండి తప్పకుంటా అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సవాల్ విసిరారు.

## 16 జరిగే గ్రామీణ భారత్ బంద్ను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చాపల వెంకటేశ్వర్లు



**కోట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా కోట మండహ కేంద్రంలో ఆటో వర్కర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు చాపల వెంకటేశ్వర్లు బి. గోపాలయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆటో కార్మికులు ఐక్యంగా ఉండాలని చదువుతో నిమిత్తం లేకుండాలైసెన్సులు బ్యాడ్జీలు ఇవ్వాలని ఆటో స్టాండ్లు ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు అలాగే ఫిబ్రవరి 16న జాతీయస్థాయిలో సిఐటియు ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ జరుగుతుందని బంద్ ను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు స్కీం వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని , ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం ఆపాలని అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత చట్టం ఏర్పాటు చేయాలని అన్ని రకాల వస్తువులపై జిఎస్టి తొలగించాలని డిమాండ్లతో బంద్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు అనంతరం బి గోపాలయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని తెలిపారు.కార్మికుల ఐక్యంగా ప్రజా ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని ఆయన తెలిపారు ప్రజా సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడమే కేంద్రంలో బిజెపికి అలవాటుగా మారిందని ఆయన దుయ్యబట్టారుఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కర్లపూడి రమణయ్య, హరినాథ్ ఆటో యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
సోమవారం 5 ఫిబ్రవరి 2024




## మెగా డీఎస్సీ కాదు....దగా డిఎస్సి..

- డీఎస్సీ పేరుతో జగన్ రెడ్డి కొత్త డ్రామా..
- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
- టిడిపి పాలనలో పెట్టుబడులు -జగన్ రెడ్డి పాలనలో గంజాయి..
- జగన్ ట్రాప్ లో పడవద్దని యువతకు పిలుపునిచ్చిన సోమిరెడ్డి

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు పాదయాత్ర సమయంలో వేలాదిగా టీచర్ పోస్టుల ఖాళీలను భర్తీ చేసేందుకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి గద్దెనిక్కి ఐదేళ్లు కాలక్షేపం చేసి ఒక పోస్ట్ డిఎస్సీ కూడా భర్తీ చేయలేదని ఏద్దేవా చేసిన సోమిరెడ్డిమెగా కాదు.దగా డిఎస్సీ అంటూ కేవలం ఓటమి భయంతోనే ఇప్పటికిప్పుడు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారన్న సోమిరెడ్డి యువత మద్యం గంజాయి వంటి వ్యసనాలకు బానిసలు చేస్తూ రాష్ట్ర యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడం ప్రజలు గమనించాలని కోరిన సోమిరెడ్డి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి యువతకు ఉద్యగావకాశాలు కల్పించారని, ఇప్పుడు జగన్ అప్పులు చేసి ప్రజలపై భారం మోపుతున్నారని ప్రజలు గమనించాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు.

## నిరంతర శ్రామికుడిలా అభివృద్ధి కోసం పని చేస్తా..!

- ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి
- ఎమ్మెల్యే అభ్యర్థి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి



**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** కొర్లగుంటలో 8వ డివిజన్ బలిజ సంఘం నిర్వహించిన ఆత్మీ య సమావేశంలో పాల్గొనడం జరిగింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా తిరుపతిని ఎంతగానో అభివృద్ధి చేశాం, కొర్లగుంట రోడ్డుని ఎలా వెడల్పు చేసి ప్రజలకి అందుబాటులోకి తీసుకొచ్చామో మీ అందరికీ తెలుసు, రోడ్డు వెడల్పు చేసేప్పుడు అందరూ వ్యతిరేకించారు కానీ ఇప్పుడు మంచిగా చేశారని అభినందిస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ఒక నాయకుడికి ఇంత కంటే ఆనందం ఏముంటుందన్నారు. అలాగే దశాబ్దాలుగా ఉన్న 22ఏ నిషేధిత భూసమస్యను పరిష్కరించి అర్హులైన ప్రజలందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు. నిరంతర శ్రామికుడిలా తిరుపతిని అభివృద్ధి చేయడానికి ప్రతి క్షణం తపిస్తూనే ఉన్నానని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధితో పాటు మీకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తానని మాట ఇస్తున్నానని ఆయన తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నానని ఆయన కోరారు.

## తాసిల్దార్ రమణయ్యను హత్య చేసిన నిందితులను అరెస్ట్ చేయాలి

**నాయుడుపేట ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) :** విశాఖపట్నం జిల్లా చిన్న గదిలి మండలం తహశీల్దార్ రమణయ్యను హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని జేఏసీ చైర్మన్,తిరుపతి జిల్లా ఏపీ ఆర్ ఎస్ ఏ కార్యదర్శి పెళ్లూరు గోపినాథ్ రెడ్డి అన్నారు. తహసిల్దార్ రమణయ్య హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే తహసిల్దార్ రమణయ్య కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

హత్యకు కారకులను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు.ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా హత్యకు కారకులైన నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.తహశీల్దార్ రమణయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరం

- తిరుపతి ఎంపీ గురుమూర్తి, సత్యవేడు నియోజకవర్గం సమన్వయకర్త నూకతోటి రాజేష్
- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత



**సత్యవేడు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో అనారోగ్యం బారినపడి చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సత్యవేడు నియోజకవర్గం పెద్ద ఏటిపక్కమ్ గ్రామానికి చెందిన కె.రవికి రూ 2.0 లక్షలు, కె.వి.బి.పురంకి చెందిన కె.సుబ్రహ్మణ్యంకి రూ 1.3 లక్షలు, కనమనంబేడుకు చెందిన వై.రామచంద్ర నాయుడుకి రూ.8.0 లక్షలు, వరదాయపాలెం గంగమిట్టకి చెందిన మంజుల రూ 1.1 లక్షలు, అల్లప్పగుంట చల్లా నాగయ్యకి రూ 2.3 లక్షలు, సూళ్లూరుపేట నియోజకవర్గం తడకు చెందిన బి.దొరబాబుకి రూ 2.7 లక్షలు, వెంకటగిరి నియోజకవర్గం వి.వినయ్ కి రూ 1.3 లక్షలు, శ్రీకాళహస్తి నియోజకవర్గం పొంగూరుకి చెందిన జి.రామచంద్రా రెడ్డికి రూ 0.6 వేల రూపాయలని అందజేశారు. రూ 19 లక్షల 03 వేల రూపాయల విలువగలిగిన చెక్కులను తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మరియు సత్యవేడు నియోజకవర్గం సమన్వయకర్త నూకతోటి రాజేష్ ఇరువురు కలిసి అందజేశారు. చెక్కులు అందజేసిన అనంతరం ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ దేశంలో కనివిని ఎరుగని రీతిలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 25 లక్షల రూపాయల వరకు ఉచిత ఆరోగ్య సేవలు పొందేవిధంగా పరిమితిని పెంచడం గొప్ప విషయ ంమని అన్నారు. ఆరోగ్యశ్రీ వర్తింపజేయడమే కాకుండా వర్తించని వారికి కూడా ఇలా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందించడం గొప్ప విషయమన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 25 లక్షల రూపాయల వరకు ఉచిత ఆరోగ్య సేవలు పొందేవిధంగా పరిమితిని పెంచడం గొప్ప విషయమని అన్నారు. ఆరోగ్యశ్రీ వర్తింపజేయడమే కాకుండా వర్తించని వారికి కూడా ఇలా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందించడం గొప్ప విషయమన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన తరువాత విశ్రాంతి సమయంలో వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు వారికీ అండగా ఉండే విధంగా వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పథకాన్నీ ప్రవేశ పెట్టి విశ్రాంతి సమయానికి రోజుకు రూ.225 లేదా నెలకు గరిష్టంగా రూ.5 వేలు ప్రభుత్వం సాయం అందిస్తోందని అన్నారు. దేశంలో కనివిని ఎరుగని రీతిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన సంస్కరణలు తీసుకు వచ్చి కార్పొరేట్ స్థాయిలో విద్య, వైద్యాన్ని అందించి రాష్ట్ర ప్రజల మన్ననలు చూరగొన్నారని మరో సారి భారీ మెజారిటీతో ముఖ్యమంత్రి కానున్నారని ధీమా వ్యక్తం చేసారు.

## టీడీపీ మైనార్టీల గొంతు కోస్తే.... జగన్ న్యాయం చేశారు

- రాజకీయాలకతీతంగా ఖలీల్ అహ్మద్ ను గెలిపించుకుంటాం
- ఎంపీ ఆదాల కార్యాలయంలో ఖలీల్ అహ్మద్ ను సన్మానించిన ముస్లిం మైనార్టీ నేతలు



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన అబ్దుల్ అజీజ్ కు టీడీపీ గొంతు కోస్తే.... మరోవైపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైనార్టీలకు ఎమ్మెల్యే స్థానం కేటాయించారని ఇది సామాజిక న్యాయమని నిదర్శనమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత కంతర్ ఆలీ పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్చార్జిగా ప్రకటించడంతో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు ఎంపీ కార్యాలయంలో శనివారం పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. అనంతరం ఖలీల్ అహ్మద్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కంతర్ ఆలీ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు న్యాయం చేసే ఒకే ఒక్క పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన 75 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో నెల్లూరు సిటీ ఎమ్మెల్యే టికెట్ ను ఒక మైనారిటీలకు వైఎస్ఆర్ కాంగ్రెస పార్టీ కేటాయించిందన్నారు. తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీలను ఓటు బ్యాంకు గానే వాడుకుంటుందని విమర్శించారు. రాజకీయాలకతీతంగా నెల్లూరు నగరం, నెల్లూరు జిల్లాలో ముస్లింలందరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకుంటామని పేర్కొన్నారు. బారాషాహీద్ దర్గా ఫెస్టివల్ కమిటీ చైర్మన్ ఖాద్రి మాట్లాడుతూ ఒక సామాన్యుడికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు సిటీ ఇన్చార్జి గా ప్రకటించడం హర్షనీయమన్నారు. తమకు నిరంతరం న్యాయం చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి అండగా ఉంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ సత్తార్, బారాషాహిద్ దర్గా చైర్మన్ ఇస్మాయిల్ ఖాదరి, మాజీ చైర్మన్ రజాక్, ఉమర్, రియాజ్, జాకీర్, అలీబాయి మౌలాలి, అంజాద్, సిహెచ్ సూరిబాబు, పలువురు ముస్లిం, మైనార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిసిల పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ

- బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** అనాదిగా భారతీయ సమాజంలో చేతి వృత్తులను నమ్ముకొని జీవిస్తున్న బలహీన వర్గాలకు చెందిన వారిని, అణచివేతకు గురవుతున్న బడుగులను అక్కున చేర్చుకొని కాపాడాల్సిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల బిసిల బలి కోరుతున్నాడని తెలుగుదేశం పార్టీ, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. జయహో బిసి కార్యక్రమం లో ముఖ్య అతిథిగా కేంద్ర మాజీ మంత్రివర్యులు పానబాక లక్ష్మి పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని ఏర్పేడు మండల కేంద్రంలో జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభించే ముందు గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైసిపి అరాచకాలకు బలై పోయిన దివంగత తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులను స్మరించుకుంటూ, రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులైన బిసి సోదర సోదరీమణులకు ఘన నివాళి అర్పించారు.ఠబిసి అంటే బ్యాక్వర్డ్ క్యాస్ట్ కాదని, బిసి అంటే బంగారు క్యాస్ట్ అని సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. బిసిలను అక్కున చేర్చుకొని ఆదరించింది ఒక్క బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మనమంతా గుర్తు చేసుకోవాలని సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు రెడ్డివారి గురవారెడ్డి, దసరథచారి,మండల అధ్యక్షులు పొన్నారావు,మండల బిసి అధ్యక్షులు మునయ్య, గుణాయాదవ్, రాచెటి సుబ్రహ్మణ్యం ,బిసి విభాగం కార్యనిర్వాహక కార్యదర్శులు రేణుకా దేవి, డా.యం.ఉమేష్ రావు, మండల నాయకులు దానంజయులు నాయుడు, నాగరాజు నాయుడు, శివ శంకర్ రెడ్డి,సూరి నాయుడు,కృష్ణ వేణి, కామేష్ యాదవ్, మునుస్వామి, తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు సదాశివం, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, గాండ్ల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, తెలుగు యువత రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ కె.వి.ప్రతాప్, తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రెడ్డి, అధికార ప్రతినిధి చెంచయ్య నాయుడు,క్లస్టర్ మునిరజా నాయుడు, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు కార్యదర్శులు యమ.యస్.రెడ్డి, భాస్కర్ గౌడ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షుడు దొరైరాజ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న సోమవారం 5 ఫిబ్రవరి 2024

# ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవలోనే ఉంటా

**రాము- గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవలోనే ఉంటానని గూడూరు నియోజకవర్గం ఎంత అభివృద్ధి చేశానని ప్రత్యేక హోదా కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి రాజీనామా చేయమంటే వెంటనే చేసి వైసిపి పార్టీలో చేరి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రజాసేవకే నా జీవితాన్ని అంకితం చేశానని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దళిత నియోజకవర్గాలలో అభ్యర్థులను మార్చడం కనీసం తిరుపతి ఎంపీగా గూడూరు ఎమ్మెల్యేగా ఉన్న ఒక ఐఏఎస్ అధికారిగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేసే నియోజకవర్గాన్ని నాయకులు కార్యకర్తలు అధికారులు సహకారంతో గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. శనివారం గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించిన మొదటిగా ఆ పార్టీలో చేరి తిరుపతి ఎంపీగా పోటీ చేశానని ఓడినప్పటికీ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైకాపాలు చేరానని.వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద ఉన్న అభిమానంతో ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్యేగా ఎంపీగా గెలిచానని.ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తన పని తను చేసుకుపోయానని. గ్రూపు రాజకీయాలు నాకు తెలియని. కొందరు పనిగట్టుకొని తనపై లేనిపోని అపోహలు సృష్టించి. నియోజకవర్గంలో కొత్త కొత్త పేర్లను తెరపైకి తెచ్చి స్థానికులకే ఇవ్వాలని ఒక వర్గం పట్టు పట్టి తన టిక్కెట్టుకు అడ్డుపడ్డారని తన పార్టీకి ద్రోహం చేసి ఉంటే చర్యలు తీసుకున్న భరిస్తానని ఏ తప్పు చేయని తనకు ఎమ్మెల్యే సీటు గాని ఎంపీ సీటు గాని రాకుండా అడ్డు తగిలి రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తున్నారని .పార్టీ కష్ట కాలంలో ఉంటే పార్టీకి అండగా నిలిచి కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేయించి గూడూరు నియోజకవర్గం అభివృద్ధి చేసిన నన్ను పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి పరిధిలో ఆరు పార్టీ కేంద్రాలను ఏర్పాటు చేశానన్నారు. నేషనల్ హైవే, రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. ప్రత్యేక హోదా కోసం పోరాటం చేశానన్నారు. దుగరాజపట్నం పోర్టు కోసం నిరాహార దీక్షలు చేశానన్నారు. మత్స్య సంపద పై ఆధారపడి ఉన్న వేల కుటుంబాలకు పులికాట్ ముఖద్వారం తెరిపించి జీవనభృతి కల్పించేందుకు కృషి చేశానన్నారు. తర్వాత జగన్ అవకాశమిచ్చారన్నారు. వైసీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు జగన్ ను జైల్లో కలిశానన్నారు. విజయమ్మ ఆధ్వర్యంలో వైసీపీలో చేరాన్నారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో పాల్గొన్నానన్నారు. తన ఏకైక ఎజెండా సామాజిక న్యాయం, సమానత్వం అన్నారు. 2009 నుండి 14 వరకూ ఓడిపోయినా ప్రజల్లోనే ఉన్నానన్నారు. ఎంతోమంది పార్టీ వీడినా పార్టీలో కొనసాగానన్నారు. కష్ట పడి నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేసినా టికెట్ ఇవ్వలేదన్నారు. కుటుంబాన్ని విడిచిపెట్టి ప్రజలకోసం పనిచేశానన్నారు. గూడూరులో గతంలో ఎవరూ చేయని అభివృద్ధిని చేసి చూపానన్నారు. ఎంపీగా ఉన్న సమయంలో రూ. 150 కోట్లతో ఆదిశంకర సమీపంలో భారీ వంతెన ఏర్పాటుకు చర్యలు తీసుకున్నానన్నారు. రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్లు, లిఫ్ట్, రెండవ పట్టణం వైపు టికెట్ కౌంటర్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి దోహదపడ్డానన్నారు. కూరగాయల మార్కెట్, రైతు బజార్, టవర్ క్లాక్ నిర్మాణం సీఎం ఇచ్చిన నిధులతోనే అభివృద్ధి చేశానన్నారు. టీటీడీ కల్యాణ మండపం, రాజావీధిలో సీసీ రోడ్డు నిర్మాణం, ఎనిమిది కోట్ల రూపాయలతో ఆటో నగర్ ఏర్పాటు, ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టామన్నారు. సిలికా, ఇసుక, క్వార్ట్జ్ లలో జోక్యం చేసుకోలేదన్నారు. గ్రామ సభల తీర్మానంతోనే సిలికా పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. చివరి క్షణం వరకూ ప్రజలతోనే ఉంటానన్నారు.పవన్ కళ్యాణ్ పిలుపుమేరకే మంగళగిరిలో ఆయనతో కలిశానని. ఆ విషయాన్ని సీఎంజగన్మోహన్ రెడ్డికి చేరవేశానని ఆయన తెలిపారు. గూడూరు నియోజకవర్గం లో గూడూరు రైతు బజార్, కూరగాయల మార్కెట్, ఆటోనగర్, రాజా వీధి, సొసైటీ ,టిటిడి, ఆటోనగర్ గూడూరు పట్టణంలోని అన్ని వీధుల్లో నియోజవర్గంలోని అన్ని మండలాల్లో కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేశానన్నారు. అయినా పార్టీ నన్ను గుర్తించలేదని పార్టీ నమ్మకద్రోహం చేసిందని. ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని ప్రజలకు సేవ చేయడానికి నా కుటుంబాన్ని వదులుకున్నానని గూడూరు లోనే నివాసం ఉంటూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలే నాకు దేవుళ్ళుగా భావించి ప్రజా సేవలోనే తరిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఏది ఏమైనా ఎన్నికల్లో తిరుపతి ఎంపీ అభ్యర్థిగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని లేకుంటే తదుపరి కార్యచరణ త్వరలో మీడియా ముందు ప్రకటిస్తానని.అధిష్టానం నిర్ణయమే తన శిరోధార్యం అని ప్రజలకు సేవ చేసే వాడిని గుర్తించాలని పార్టీని నమ్ముకుని కష్టకాలంలో ఉన్న వాళ్ళకి అధిష్టానం గుర్తింపు ఇవ్వాలని , ఈసారి ఎంపీ అభ్యర్థిగా గెలిచి తన తడాఖా ఏంటో రుచి చూపిస్తానని ఎంపీగా మరొకసారి ఎమ్మెల్యేగా గెలిపించిన ఐదేళ్లుగా గూడూరు ప్రజలకు సేవ చేసినందుకు. ఎంపీగా ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు చేసినందుకు నాకు సహకరించిన ప్రజలకు నాయకులకు, పాదాభివందనమని మీకు సేవ చేయడానికి నా జీవితం ఉందని నా ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవకే నా జీవితం అంకితం చేస్తానని పాత్రికేయుల ముందు తన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా వైకాపా నాయకులు హాషిమ్ జన్మదిన వేడుకలు

**రాము -గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** వైకాపా నాయకులు హాషిమ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.గూడూరు పట్టణంలోని కరణాల వీధిలో నివాసముంటున్న వైకాపా నేత పొనకా శివకుమార్ రెడ్డి నివాసంలో స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం దేవసేనమ్మ మాట్లాడారు.పట్టణంలోని కరణాల వీధిలో నివాసముంటున్న వైకాపా నేత శివకుమార్ రెడ్డి నివాసంలో ఆదివారం వైకాపా నాయకులు హాషిమ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి..ముందుగా పొనకా శివకుమార్ రెడ్డి, దేవసేనమ్మలను హాషిమ్ కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం అందరి సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు.అక్కడి వారందరికీ పంచి పెట్టారు..ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ...హాషిమ్ మంచి వ్యక్తి అని కొనియాడారు.తరచూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఇంకా మరికొందరు



మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోదండ రామయ్య,జమళ్ళ వాసు,అజీజ్ ఖాన్,ముని,సాయి,అహ్మద్ బాషా,అల్తాఫ్,విజయ్,చిన్నా,నాగేంద్ర ,ముబారక్ అస్లాం,రిషద్,తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ స్మృతి వనం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి



**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట మండలంలోని మేనకూరులో సకల సౌకర్యాలతో నిర్మించిన వైయస్సార్ స్మృతి వనం ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వైయస్సార్ స్మృతి వనం ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేనకూరు ప్రాంతంలో సెజ్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన మాజీ మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన స్మృతి వనాన్ని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. వైయస్సార్ స్మృతి వనం ప్రాంగణంలో డిజిటల్ లైబ్రరీ, విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం, బల్క్ మిల్క్ డ్రగ్ యూనిట్లను, మంత్రి ప్రారంభించనున్నట్లు తెలిపారు, అలాగే నాడు నేడు పథకం ద్వారా నిర్మించిన అదనపు పాఠశాల గదులను మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నెల్లూరు జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, పలువురు సీనియర్ వైకాపా నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు.ఆయన వెంట వైసిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కట్టా కమలాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నల్లు కస్తూరయ్య తదితరులు ఉన్నారు.

## రాష్ట్రాన్ని గంజాయి హబ్ గా మార్చిన ఘనత వైకాపా దే



**రాము -గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఈ రాష్ట్రాన్ని గంజాయి హబ్ గా మారుస్తూ యువతను నిర్వీర్యం చేయడమే కాక ఎన్నికలకు నెల రోజుల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులకు టోకరా వేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని యువత గద్దె దించాలని గూడూరు తేదేపా నాయకులు అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య మరియు తిరుపతి పార్లమెంటు క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని గంజాయి, మాదకద్రవ్యాల నిలయంగా మారుస్తూ యువతను నిర్వీర్యం చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని వారు పిలుపునిచ్చారు. ఆంధ్ర రాష్ట్రం వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గంజాయి కి నిలయంగా మారిందని, గంజాయిని పండిస్తూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సరఫరా చేయడంలో ప్రభుత్వం సహకరిస్తుందని, ఒకప్పుడు దేశంలో డ్రగ్స్ గంజాయి ఎక్కడ పట్టుబడినా, దాని మూలాలు గోవా రాష్ట్రమని చెప్పుకునేవారని , కానీ నేడు దేశంలో గంజాయి , మాదకద్రవ్యాలు ఎక్కడ పట్టుబడినా దాని మూలాలు ఆంధ్ర రాష్ట్రంలో బయటపడుతున్నాయని , దానికి నిదర్శనం ఏపీఎస్పీ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ మరియు కానిస్టేబుల్ గంజాయిని అక్రమంగా తరలిస్తూ పట్టుబడడమే తార్కాణమని ఆయన అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వాన్ని రాష్ట్ర యువత కంకణం కట్టుకొని రాబోవు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి గద్దె దించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంట్ తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కమిటీ సభ్యులు పిల్లెళ్ళ శ్రీనివాసులు, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అల్లి హుస్సేన్ , పట్టణ కార్యదర్శి మునగాల చక్రవర్తి, తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు సిరాజ్ , తెలుగు యువత నరేష్, పురుషోత్తం పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
సోమవారం 5 ఫిబ్రవరి 2024

# మేత పోరంబోకు భూమిపై మీ పెత్తనం ఏంటి?

- మూగజీవాలు గేదెలు ఎక్కడ మేయాలి..
- అడ్డుకున్న పెద్ద పరియ రాచపాళెం గ్రామస్తులు ..
- ఇరు వర్గాల మధ్య వాగ్వాదం ..?



**ఓజిలి ప్రతినిధి (ప్రజా ప్రశ్న ) :** ఓజిలి మండలం పెద్ద పరియ రాచపాళెం గ్రామంలో మేత పరంబోకు భూములను కొంతమంది ఆక్రమించేందుకు ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకున్నారు. తరతరాలుగా ప్రతి గ్రామానికి మంద బైలు, మేత పరంబోకు భూములలో గేదెలు, మూగజీవాలు మేపుకునేందుకు కొంత భూమిని బ్రిటిష్ కాలంలోనే కేటాయించారు. నాటి నుంచి నేటి వరకు ఆ భూముల్లో మూగ జీవాలను మేపుకుంటూ గ్రామస్తులు జీవనం సాగిస్తున్నారు. ఈ మేత పోరంబోకు భూమిని కొందరు వ్యక్తులు రెవిన్యూ అధికారుల సహాయంతో మేత పురంబోకు భూమిని, వాగులు వంకలు కలిపి చదును చేసి ఇది తమ భూమి అంటూ ఈ భూములను నేను లీజుకు తీసుకున్నట్లు బుకాయిస్తున్నారని గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ గ్రామంలో దాదాపు 40 ఎకరాలకు పైబడి మేత పరంబోకు మందు బైలు ప్రభుత్వ భూములు ఆ గ్రామానికి చెందిన అందరికీ ఆ భూములపై హక్కు ఉందని పశువులు జోకులు మేపుకునేందుకు మా జీవనాధారం పశువులు భూములు మేపుకున్నందుకు వీలుగా ఈ భూములు ఉన్నాయని . ఈ పరిసరాల్లో తప్ప ఇంకెక్కడ భూములు లేవని పదార్థంగా ఉంచాలని ఈ భూములను యధాతధంగా ఉంచాలని గ్రామానికి చెందే విధంగా రెవెన్యూ అధికారులు చొరవ తీసుకోవాలని. అధికారులకు మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు. కొందరు అధికారులు కొంతమంది వ్యక్తులు ప్రమేయంతో ఇక్కడ ప్రభుత్వ భూములు ఇస్తాను సారంగా ఆక్రమణలకు గురవుతున్నాయని ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూములు ఆక్రమించిన వ్యక్తులపై కొరడాలు చూపించాలని ఈ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ఇటు గ్రామస్తులకు, మూగజీవాలకు జీవనాదం కల్పించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.



# హిందూ ధర్మంలోకి ఇతం మతస్థులకు స్వాగతం

- టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

*హిందూ ధర్మం పట్ల ఆకర్షితులై స్వచ్ఛందంగా ముందుకు వచ్చే అన్య మతస్థులను సాదరంగా స్వాగతిస్తామని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రకటించారు. ఇందుకు గానూ తిరుమలలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని తిరుమలలో జరుగుతున్న ధార్మిక సదస్సులో వెల్లడించారు. సదస్సులో ప్రారంభోపన్యాసం చేసిన భూమన కరుణాకర్ రెడ్డి.. హిందూ ధర్మంలోకి వచ్చే అన్యమతస్థులకు హిందూ ఆచారాలు, సంప్రదాయాలపై తిరుమలలో శిక్షణ ఇచ్చే కార్యక్రమంపై ఆలోచిస్తున్నట్లు తెలిపారు.*



**తిరుమల ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుమల ఆస్థాన మండపంలో ధార్మిక సదస్సు రెండోరోజూ కొనసాగింది. శనివారం ప్రారంభమైన సదస్సు మూడురోజుల పాటు జరుగుతుంది. పలువురు పీఠాధిపతులు, మఠాధిపతులు, స్వామీజీలు ధార్మిక సదస్సులో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి రెండో రోజు ప్రారంభ ఉపన్యాసం చేశారు. హిందూ సనాతన ధర్మం ప్రపంచంలోనే అతి ప్రాచీనమైనదని భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. మానవులు ధర్మబద్ధంగా జీవించాలని తెలిపే హిందూ సనాతన ధర్మాన్ని ఆచరించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చే ఇతర మతాలకు చెందిన వారిని స్వాగతిస్తామని అన్నారు. సనాతన హిందూ ధర్మాన్ని వ్యాప్తి చేయడంలో భాగంగా హిందూ ధర్మం పట్ల అపారమైన గౌరవం, విశ్వాసం గల ఇతర మతాలవారిని ఆహ్వానించేందుకు తిరుమలలో తగిన ఏర్పాట్లు చేసేందుకు టీటీడీ ప్రణాళికలు రచిస్తోందని చెప్పారు. ఇతర మతాల భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వస్తే శ్రీ వేంకటేశ్వరస్వామివారి పాద కమలాల వద్ద హిందూ ఆచారాలు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలపై శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని అన్నారు. తాను రాజకీయాల్లో ఉన్న సమయంలో కూడా భగవంతుడిని, సనాతన హిందూ ధర్మాన్ని వ్యతిరేకించలేదని కరుణాకర్ రెడ్డి స్పష్టం చేశారు.శ్రీ వేంకటేశ్వర స్వామివారి దయతోనే తాను రెండు సార్లు టీటీడీ ఛైర్మన్, మూడు సార్లు టీటీడీ బోర్డు సభ్యుణ్ని అయ్యానని చెప్పారు. తన ద్వారా ఇలాంటి గొప్ప పనులు చేయించాలనే స్వామివారు తనకు ఈ అదృష్టం ప్రసాదించారని అన్నారు భూమన. ధార్మిక సదస్సులో స్వామీజీలు అందించే సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుని సనాతన హైంధవ ధర్మం పరిఢవిల్లేలా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. మరోవైపు హిందూ ధర్మంలోకి రావాలనుకునే అన్య మతస్థులకు హిందూ ఆచారాలపై ట్రైనింగ్ ఇస్తామని టీటీడీ ఛైర్మన్ ముందుకు రావడాన్ని సదస్సులో పాల్గొన్న పీఠాధిపతులు అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల వలన సనాతన హిందూధర్మ వ్యాప్తి జరుగుతుందని అభిప్రాయపడ్డారు.



## వాలంటీర్ సౌజన్య సేవలు అభినందనీయం!

### ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందించిన వలంటీర్‌సౌజన్య..!

**రాము –గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గుండె సంబంధిత ఆపరేషన్ చేయించుకుని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పింఛను స్వయంగా వచ్చి తీసుకోలేని పరిస్థితిలో ఉన్న ఓ మహిళ వద్దకు వాలంటీరే స్వయంగా వెళ్లి పింఛను మొత్తాన్ని అందజేసి బాధితురాలికి ధైర్యం చెప్పివచ్చింది.తిరుపతి జిల్లా తిలక్ నగర్ కు చెందిన కందిపాటి హేమలత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా నెలనెల వితంతు పింఛను పొందుతోంది.హేమలత ఇటీవల అనారోగ్యం బారినపడి నెల్లూరు సిటీ పరిధిలోని నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో గుండె సంబంధిత ఆపరేషన్ చేయించుకుని వైద్యం పొందుతుంది.ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అందించే ఆరోగ్యశ్రీ పథకం సద్వినియోగం చేసుకుని వైద్యుల పర్యవేక్షణలో హేమలత వైద్య చికిత్సలు పొందుతోంది.ఫిబ్రవరి నెల పింఛను మొత్తాన్ని అందించేందుకు వాలంటీర్ సౌజన్య లబ్ధిదారుదారుని ఇంటికి వెళ్లగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలిపారు.ఫోను ద్వారా వివరములు తెలుసుకుని నెల్లూరులో చికిత్స పొందుతున్న బాధితురాలి వద్దకు వెళ్లి పింఛను మొత్తం రూ:3000/– అందించి ధైర్యం చెప్పి రావడం జరిగింది.వాలంటీర్ ద్వారా పింఛను అందేలా చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికి,అధికారులకు లబ్ధిదారు హేమలత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పాశిం సతీమణికి నోబెల్ అవార్డు

**మొదటిపేజీ తరువాయి :** మీడియాకు తెలిపారు . తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరానికి చెందిన వసంత యోగ అకాడమీ ఆధ్వర్యంలో గత సంవత్సరం నవంబర్ నెలలో ఆన్లైన్లో నిర్వహించిన యోగా పోటీలలో గూడూరు పట్టణానికి చెందిన సంధ్యారాణి సూర్య నమస్కారాలు విభాగంలో నోబెల్ రికార్డు రికార్డు స్థాపించారని తెలిపారు . సంధ్యారాణి సూర్య నమస్కారాలు నాన్ స్టాప్ గా 108 సార్లు అతి తక్కువ సమయంలో చేయడంతో ఆమె నోబెల్ వరల్డ్ రికార్డ్ సృష్టించినట్లు న్యూఢిల్లీకి చెందిన ఆ సంస్థ నిర్వాహకులు ప్రకటించారని తెలిపారు . యోగ మన భారతదేశ సంపద అని గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ సతీమణి నోబెల్ వరల్డ్ రికార్డ్ సృష్టించిన సంధ్యారాణి మీడియాకు తెలిపారు . ఆన్లైన్లో నిర్వహించిన యోగా పోటీలలో నోబెల్ వరల్డ్ రికార్డ్ సృష్టించిన సంధ్యారాణి ఆదివారం గూడూరు పట్టణంలోని ఆమె నివాసంలో మీడియాతో మాట్లాడుతూ వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు యోగ అలవాటు చేసుకోవాలని అభిలాషించారు . యోగా సాధన ద్వారా మానసిక ప్రశాంతత పొందడంతో పాటు ఆరోగ్యవంతంగా ఉంటామని పేర్కొన్నారు . ప్రపంచ దేశాలు మన దేశ సంపద అయిన యోగాపై దృష్టి సారించి వారు యోగ సాధన చేస్తున్నారని తెలిపారు . సూర్య నమస్కారాలు విభాగంలో నోబెల్ వరల్డ్ రికార్డు నెలకొల్పడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు .

## వైసీపీని తరిమి కొట్టాలి

**కోట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రానున్న ఎన్నికల్లో అరాచక వైసీపీ పాలన తరిమికొట్టాలని జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు కోరారు. కోట మండలం సిద్దమ్మకండ్రిగ గ్రామంలో ఆదివారం జనంలోకి జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అరచకపాలనాలో అన్ని వర్గాలవారు ఇబ్బందులు



పడుతున్నారని జరగబోయే ఎన్నికల్లో వైసీపీని తరిమికొట్టి జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని గెలపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన షణ్ముఖ వ్యూహం లో బాగంగా అమలు చేసే పదకాల వల్ల అన్ని వర్గాల వారు లబ్ది పొందుతారని తెలిపారు. అంతకుముందుగా శ్మశానానికి దారిలేదని, అంగన్వాడీభవనం లేదని, పాఠశాల పరిసరాలు సరిగా లేవని గ్రామస్థులు జనసేన నాయకుల దృష్టికి తీసుకురాగా రాబోయే జనసేన,టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంలో సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం జనసేన కోట మండల అధ్యక్షులు దామార పు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ వైసీపీ పాలనలో సామాన్యులు బతికే పరిస్తితి లేదని అందరి సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజప్రబుత్వం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ కార్యక్రమాల పీఓసీ మోహన్, గూడూరు పట్టణ అధ్యక్షులు ఇంద్రవర్ధన్, కోట మండల నాయకులు గజ్జల అంకయ్య, పోలిచేర్ల కోటయ్య, వల్లూరు పరశురామ్, కోటయ్య, శ్రీనాథ్, మాతయ్య, శ్రీనివాసులు, మర్రి రాము, నగిసెట్టి సురేష్, ఏంబటి జగదీష్ పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
సోమవారం 5 ఫిబ్రవరి 2024

# మేము సిద్ధం ఓటుతో అంటున్న నెల్లూరు జనసైనికులు సభ



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** ఇటీవలే పాన్ ఇండియా కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పవన్ కళ్యాణ్ సమక్షంలో మంగళగిరిలో జనసేన పార్టీలో చేరిన సందర్భంగా నెల్లూరులో జానీ మాస్టర్ ని జనసైనికులకు పరిచయం చేస్తూ జనసైనికుల సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ , జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర ,జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కిషోర్ గునుకుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేములపాటి అజయ్ మాట్లాడుతూ తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ అలాగే మొత్తం భారతదేశంలోనే ఒక పెద్ద కొరియోగ్రాఫర్ గా ఎదిగిన జానీ మాస్టర్ మన నెల్లూరు బిడ్డ అయినందుకు చాలా గర్వంగా ఉందని , ఇంత పెద్ద స్థాయికి ఎదిగిన జానీ మాస్టర్ పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు నచ్చి , ప్రజలకు సేవ చేయాలనే మంచి దృక్పథంతో జనసేన పార్టీలో చేయడం చాలా సంతోషంగా ఉందని చెబుతూ జానీ మాస్టర్ ని జనసైనికులకు పరిచయం చేసారు.అలాగే తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు అందరం సమిష్టిగా అధిష్టానం ఆదేశానుసారం, బూత్, పంచాయతి స్థాయి పకడ్బందీ వ్యూహంతో ముందుకెళ్ళాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన-టిడిపి ఉమ్మడి ప్రభుత్వం స్థాపించేందుకు అందరూ కృషి చేసి జనసేన పార్టీని విజయతీరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నాని తెలిపారు.అలాగే కిషోర్ గునుకుల మాట్లాడుతూ జానీ మాస్టర్ కి పవన్ కళ్యాణ్ తో సాన్నిహిత్యం ఈ రోజుది కాదని , పవన్ కళ్యాణ్ ప్రజా సేవ కోసం కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ పెట్టినప్పటి నుండి ఉందని , అలాగే పవన్ కళ్యాణ్ ఎలాగైతే చిన్నప్పటినుంచి సేవాగుణం కలిగి ఉన్నారో, జానీ మాస్టర్ కూడా అదే విధంగా ప్రజలకు సేవ చేయడం కోసం జనసేన పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.





# ధార్మిక సదస్సులో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి అనుగ్రహ భాషణం



**తిరుమల ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుమల ఆస్థాన మండపంలో జరుగుతున్న శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సు ఆదివారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సదస్సులో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి పాల్గొన్నారు. ముందుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతి సమర్పించారు. ఈ సందర్భంగా తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి అనుగ్రహ భాషణం చేస్తూ దేశవ్యాప్తంగా గల పీఠాధిపతులు, మఠాధిపతులను ఆహ్వానించి శ్రీవారి పాదాల చెంత ధార్మిక సదస్సు నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. స్వామీజీలు ఆయా సాంప్రదాయాల్లో ధర్మప్రచారం చేస్తున్నారని, వారి విలువైన సూచనలు తీసుకొని టీటీడీ మరింతగా ధర్మ ప్రచారం చేస్తుందని తెలియజేశారు. భూమన కరుణాకర రెడ్డి గతంలో టీటీడీ ఛైర్మన్ గా ఉన్న సమయంలో ధార్మిక సదస్సులు నిర్వహించి వినూత్నమైన ధర్మ ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని చెప్పారు. ప్రస్తుత సదస్సు ద్వారా తిరిగి ధార్మిక కార్యక్రమాలను వేగవంతం చేస్తారని తెలిపారు. తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి అనుగ్రహభాషణం చేస్తూ ధార్మిక సదస్సులో ఇంత పెద్ద సంఖ్యలో స్వామీజీలు పాల్గొనడం శుభసూచికమన్నారు. పూర్వయుగాల్లో యజ్ఞయాగాది క్రతువులు చేస్తే మోక్షం లభించేదని, కలియుగంలో నామసంకీర్తన చేస్తే చాలు భగవంతుని కృప తప్పక కలుగుతుందని తెలియజేశారు. భగవన్నామస్మరణతో భక్తులు తమ కష్టాలను దూరం చేసుకుని, ముక్తి మార్గం వైపు పయనించవచ్చున్నారు. టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి, ఈవో ఏవి.ధర్మారెడ్డి, టీటీడీ జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సీవీఎస్వో నరసింహ కిషోర్, ఎస్వీబీసీ సీఈఓ షణ్ముఖ్ కుమార్, వేద వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, సీఈ నాగేశ్వరరావు, సీపీఆర్వో డా.టి.రవి, ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డా. ఆకెళ్ల విభీషణశర్మ, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజగోపాల్, హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి సోమయాజులు, దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## సూళ్లూరుపేట నియోజకవర్గం మన సూళ్లూరుపేట మన నెలవల

**నాయుడు పేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సూళ్లూరుపేట నియోజకవర్గం దొరవారిసత్రం మండలం తనియాలి గ్రామపంచాయతీకి చెందిన వేమసాని శోభన్ నాయుడుని తిరుపతి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా ప్రకటించారు.ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా నియమితులైన వేమసాని శోభన్ నాయుడు ని నియోజకవర్గంలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించారు. అనంతరం శోభన్ నాయుడు తిరుపతి మాజీ పార్లమెంట్ సభ్యులు సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం గారిని కలిసి శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కలిసిన పాల్చూరు అమరేంద్ర యాదవ్



**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట మండలం మేనకూరు పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభో త్సవం మరియు వైయస్సార్ స్మృతీ వనం ప్రారంభోత్సవ కార్య క్రమానికి విచ్చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని ఓజిలి మండలం వైసీపీ నాయకులు పాల్చూరు అమరేంద్ర యాదవ్,అర్ధమాల రవీంద్రబాబు, కె.బాబు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేశారు.

## ఓజిలి మండల ఎస్సైగా రవిబాబు బాధ్యతలు స్వీకరణ..!!



**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండల ఎస్సైగా రవిబాబు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యత తో విధులు నిర్వహిస్తూ స్టేషన్ కు వచ్చే వారితో ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించి చట్టపరంగా వారికి అవసరమైన రక్షణ చర్యలు చేపడతానని తెలిపారు. స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమా లకు అడ్డుకట్ట వేస్తూ క్రైమ్ రేట్ తగ్గిస్తానని స్పష్టంచేసారు. రానున్న ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని నిఘా వ్యవస్థను మరింత కట్టుదిట్టంగా అమలు చేస్తానన్ని తెలిపారు.అసాంఘిక కార్యక్రమాలు..ఆ తరహా చర్యల కు పాల్పడే వారి కదలికల పట్ల నిరంతరం పర్యవేక్షణ గస్తీ నిర్వ హించడం జరుగుతుందన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటు లో ఉంటానని పోలీస్ శాఖపై మరింత విశ్వసనీయతను కల్పిస్తానన్ని స్పష్టం చేసారు.

ప్రజాప్రశ్న
సోమవారం 5 ఫిబ్రవరి 2024

# బీసీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం



▸▸ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్

▸▸ బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది టిడిపి పాలనలోనే..

▸▸ జయహో బిసి కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** సంక్షేమం కావాలంటే నారాచంద్రబాబు నాయుడు రావాలిబీసీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్ అన్నారు. ఆదివారం నెల్లూరు జిల్లా,వెంకటగిరి నియోజకవర్గం,కలువాయి లోని తెలుగుదేశం పార్టీ నందు జరిగిన జయహో బీసీ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ బీసీ సీనియర్ నాయకులతో కలిసి టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్ పాల్గొన్నారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బీసీల లో రాజకీయ చైతన్యాన్ని తీసుకురావడానికి ఎన్టీఆర్ స్థానిక సంస్థల ఎన్ని కల్లో రిజర్వేషన్లు కల్పించారన్నారు. చంద్రబాబు నాయుడు బీసీల సంక్షే మం కోసం ఎన్నో పథ కాలను అమలు చేశాడన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుం చి రాష్ట్ర వ్యాప్తంగా బీసీ నాయకులపైన దాడులు చేసి, అక్రమ కేసులు బనాయించి, చిత్రహింసలకు గురిచేశార తన్నారు.గతంలో బీసీ కార్పొరేషన ద్వారా అర్హులైన బీసీలకు రుణాలతో పాటు పలు సంక్షేమ పథకాలు వర్తించేవన్నారు. వైసీపీ ప్రభు త్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీ కార్పొరేషనను నిర్వీ ర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికల ముందు బీసీలే పార్టీకి వెన్నెముక అని చెప్పిన జగనమోహనరెడ్డి అధికారం హస్తగతం అయినప్పటి నుంచి బీసీలను అణగదొక్కడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నవరత్నాల ముసుగులో బీసీ కార్పొరేషనకు నిధులు మంజూరు చేయకుండా, సబ్సిడీ రుణాలు సైతం ఇవ్వకుండా పంగనామాలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశా రు. చదువు పూర్తిచేసిన బీసీ నిరుద్యోగులు ఇక్కడ ఉద్యోగాలు రాక వలసలు పోతున్నారన్నారు. అయినప్పటికీ జగన సర్కార్‌లో ఏ మాత్రం చలనం లేదన్నారు. పైగా బీసీ పేద విద్యార్థులను విదేశీ విద్యకు దూరం చేశారని ఆగ్ర హం వ్యక్తం చేశారు.బీసీలకి రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది అన్న ఎన్టీఆర్. బీసీలకు పుట్టినిల్లు టిడిపి. బీసీలకు న్యాయం టిడిపి తోనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ యాదవ్ పేర్కొన్నారు.నా బీసీ, నా ఎస్సీ అంటూ జగన్ మాయ మాటలు చెప్పి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మోసగించాడు. బీసీ కార్పొరేషన్లు జగన్ నిర్వీర్యం చేశారు అని ఆయన అన్నారు.బీసీ రిజర్వేషన్లు 10 శాతం తగ్గించిన దుర్మార్గుడు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఇకనైనా ప్రజలు ఈ అరాచక పాలనను ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలికులు జెన్ని రమణయ్య , తిరుపతి జిల్లా బీసీ అధ్యక్షులు సదాశివం , రాష్ట్ర బీసీ కార్యనిర్వహక కార్యదర్శి మునిస్వామి , కలువాయి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్ల నాయుడు , మల్లికార్జున ,వేణుగోపాల్ రెడ్డి , సోమిరెడ్డి , జగదల్ నాయుడు , చీపినాపి సర్పంచ్ పెంచలయ్య, డాక్టర్ నరసింహులు, కండె ప్రసాద్ మరియు పలువురు తెలుగుదేశం పార్టీ బీసీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# నాయుడుపేటలో అంబేద్కరిజం - సిద్ధాంత పాటలపై శిక్షణా తరగతులు

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట పట్టణంలోని శ్రీ పెసల గుర్రప్ప ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు"అంబేద్కరిజం – సిద్ధాంత పాఠాలు"అనే అంశంపై శిక్షణ తరగతులు నిర్వహించారు.అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తూపిలి నాగరాజు అధ్యక్షతన శిక్షణా తరగతులను నిర్వహించారు.ప్రధాన బోధకుడిగా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాస్టర్ రామచంద్రరావు ఇంగిలాల వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఏడిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రబోతు సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగిటి వెంకటయ్య,



నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఇంగిలాల సంపూర్ణ బాబు, వెంకటగిరి ఏడిపిఎస్ నాయకులు, సూళ్లూరుపేట నాయకులు పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా డాక్టర్ కల్లూరు గురవయ్య పాల్గొని ప్రసంగించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిలి గుణ, ఏలూరు శివ, బీఎస్పీ నాయకులు మరియు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి తొప్పని రమణయ్య పాల్గొన్నారు. అంబేద్కరిజం లో భాగంగా బాబాసాహెబ్ అంబేద్కర్ సాంఘిక విప్లవ సిద్ధాంతం, ఆర్థిక విప్లవ సిద్ధాంతం, రాజకీయ విప్లవ సిద్ధాంతం అనే విషయాలగా బోధించారు.

# ఎమ్మెల్యే వెలగపల్లి సౌజన్యంతో క్రీడా పరికరాలు బహుకరణ

**రాము –గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)**

గూడూరు స్థానిక ఎమ్మెల్యే. వెలగపల్లి వరప్రసాద రావు ఆత్మీయ సభ గూడూరు నందు అల్లూరి ఆదిశేషారెడ్డి స్టేడియం నందు ఏర్పాటు చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడూరు అల్లూరు ఆదిశే షారెడ్డి స్టేడియం నందు ఉన్నటువంటి ఇబ్బంది లను ఆయన పరిగణంలోకి తీసుకొని వాకర్స్ మరియు హాకీ ప్లేయర్స్ కు మరియు క్రికెట్ ప్లేయర్లకు ఆయన 50 వేల రూపాయలు క్రికెట్ కిట్టును మరియు హాకీ ప్లేయర్స్ కు స్టిక్స్ ను. మరియు. 20 జతలు షూస్ ను పంపిణీ చేశారు అంతేకాకుండా స్కేటింగ్ కి అనుకూల మైనటు వంటి స్థలాన్ని 12 సెంట్లు గవర్న మెంట్ హాస్పిట



ల్ ఆవరణంలో నుంచి ఆయన కొంత తీసి ఇచ్చిన ట్టు చెప్పారు దీనికి ఆయన పడ్డ శ్రమ గవర్నమెం ట్ ని ఒప్పించి ఆ 12 సెంట్లు ఇప్పించడంలో ఆ యనకు ఆయనే సాటి అయింది ఆడవాళ్లకు ఫిజి కల్ ఫిట్నెస్ సెంటర్ను అల్లూరి ఆదిశేషారెడ్డి స్టేడి యం నందు మరియు మగవారికి సపరేట్గా ఫిజికల్ ఫిట్నెస్ సెంటర్ ను ఏర్పాటు చేసిన ఘనత స్థానిక ఎమ్మెల్యే గారిదే.. ఆరోగ్యం కోసం అహల్లాదము కోసం క్రీడలు మరియు ఫిజికల్ ఫిట్నెస్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు పై కార్యక్రమానికి విచ్చే సినటువంటి క్రీడాకారులకు వాకర్స్ కు అల్పాహార విందు ఏర్పాటు చేయడం జరిగింది అల్పాహార విందు స్పాన్సర్ చేసింది సుమన్ .రమణయ్య పై కార్యక్రమాన్ని విజయవంతంగా చేసినటువంటి యమహా షోరూం సుబ్రహ్మణ్యం ఇండస్ట్రీ లిస్ట్ రాజా మునిగిరీష్ అందరికి ఆయన ఎంతో కృతజ్ఞత భావంతో వినంబరంగా తెలియజేశారు.

## నెహ్రూ యువ కేంద్రం నెల్లూరు జిల్లా సలహా మండలి సభ్యుడుగా శ్రీనివాస్ యాదవ్



**రాము– గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నెహ్రూ యువ కేంద్రం నెల్లూరు జిల్లా సలహా మండలి సభ్యులు గా గూడూరు పట్టణానికి చెందిన గుమ్మడి శ్రీనివాస్ యాదవ్ నియమిస్తూ నెహ్రూ యువ కేంద్రం డైరెక్టర్ నితీష్ కుమార్ మిశ్రా ఉత్తర్వులు జారీ చేశారు. గూడూరులో యువమోర్చాలో కీలకంగా ఉన్న శ్రీనివాస్ యాదవ్ సేవలు గుర్తిస్తూ నామినేటెడ్ పోస్ట్ ఇవ్వడంపై పలువురు సన్నిహితులు అభినందనలు తెలిపారు.

## చిత్తూరు సబ్-డివిజన్ డి.ఎస్పీ గా పదవీ భాధ్యతలు చేపట్టిన ఎం.రాజ గోపాల్ రెడ్డి



**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** చిత్తూరు సబ్–డివిజన్ డి.ఎస్పీ గా శ్రీ ఎం.రాజ గోపాల్ రెడ్డి ఈరోజు ఉదయం సబ్–డివిజన్ కార్యాలయములో పదవీ బాధ్యతలు స్వీకరించారు. కర్నూల్ జిల్లా రేవనూరు గ్రామినికి చెందిన శ్రీ ఎం.రాజ గోపాల్ రెడ్డి గారు 1991 బ్యాచ్ లో ఎస్సైగా పోలీసుశాఖలో చేరారు. మొదటి పోస్టింగ్లో చిత్తూరు జిల్లాలో బాధ్యతలు చేపట్టారు. ఎస్ఐ గా పలుచోట్ల పనిచేసిన అనంతరం సిఐ గా పదోన్నతి పొంది చిత్తూరు జిల్లాలోని కుప్పం మరియు వెస్ట్ సర్కిల్ మరియు తిరుపతి, నెల్లూరు లో విధులు నిర్వహించి డిఎస్పీ గా రాయలసీమ జిల్లాల్లో ని గూడూరు మరియు నాయుడుపేట నందు ఎస్.డి.పి.ఓ. గా పనిచేసి ఇప్పుడు చిత్తూరు సబ్–డివిజన్ డి.ఎస్పీ గా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ ని మరియు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ని మర్యాద పూర్వకంగా కలిసారు.

## బత్తిన విజయ్ కుమార్ ని కలిసిన మెరిగ మురళీధర్



**రాము –గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గూడూరు వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు ,బత్తిన విజయకుమార్ ని ఆదివారం ఆయన నివాసంలో ఎమ్మెల్సీ విప్ , గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మెరుగు మురళీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు . బత్తిన విజయ్ కుమార్ ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ కుపుష్పగుచ్చం అందజేసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు . అంతరం శాలువాతో బత్తిన విజయ్ కుమార్ ను సన్మానించారు. పలు విషయాలపై చర్చించుకున్నారు. రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని చర్చించుకున్నా.



